


క్రొత్తపల్లి సూర్యారావు గారు

మహాపతివ్రతలకు నమస్కారము. అనసూయ లేని తల్లులకు దండములు. గర్వరహితలైన జనకులకు మ్రొక్కులు. శాంతస్వభావముగల మాతలకు జోతలు. ఏ ముగ్గురు తల్లుల దయలేకున్నఁ బ్రపంచములోనివారు తలయెత్తుటకు వలనుపడదో వారికి సాష్టాంగములు. ఏ పురుషుఁడు రాకున్న లోకములోని కథలకు గాథలకు మొదలుగాని తుదగాని దొరకదో వారికి మోడ్పుఁగేలు. సకలకల్మషములను దొలఁగించు గంగాదేవికి వందనములు. తలయెత్తి గగనముమీఁదికి రెండుచేతులు జాఁచి జయజయధ్వానము చేసితిమా వైకుంఠమును సత్యలోకమును మనస్తోత్రములు చేరినట్లు వెంటనే ప్రత్యుత్తరమిచ్చు తంత్రీమార్గము ఖేచరవాణికి స్తుతికదంబము. లోకులకు భక్తి కుదురుటకును, గర్వము తొలఁగుటకును, మంచిపేరు గడించుటకును, మహాత్ముల మహిమముఁ దెలిసికొనుటకును లోకజ్ఞానము సంపాదించుటకును, దోషములు నశించుటకును, సన్మార్గమున బుద్ధి నిలుచుటకును బుద్ధిశాలులైన మన పెద్దలు బహుకాలము క్రిందటనే విశేషముగాఁ బ్రసంగవశమునఁ గథలక్రిందఁ గొందఱు చారిత్రములు వ్రాసిపెట్టిరి. అట్టివానిలో నేను నిన్నమొన్న నొక్కచో నొక్కకథ విని నా చెల్లెండ్రకు వినిపించుచున్నాఁడను. ఒక్కసారి చదివినంతనే తెలియునంత తేటగా నున్నది. నా వ్రాఁతలోనే కాని కథలోఁ దిద్దుకలు లేవు. విషమసంధులు లేవు. ఛందోదోషములకు భయము లేదు. కావున నన్ను విడువలేదు. సహోదరీమణులారా! ఈ చదివినయెడల దీనిని [illegible] [illegible]

సంతోషము గలుగును. నిర్మల హృదయములతో నా వ్రాఁతలను జదివి పరీక్షించిన నా మేనకోడండ్రకుఁ గొన్ని రహస్యములు మీరు తెల్పఁగలరు. కథ చెప్పెదను వినుండు.

అగ్గికిఁ జెదపట్టునా! పట్టినదని చెప్పుకొనుచున్నారు. ఒకప్పుడుఁ దనలో దిగి మునిఁగిన వారి పాపములను బటాపంచలుచేయు గంగాదేవిని మనము విడిచిపెట్టిన పాపములన్నియు మొత్తమై "చూచితిరా బుద్ధిలేని నరులకు బుద్ధివచ్చుటకై మనము పట్టుకొని వారిని బాధింతుమండ సహింపక గంగ మనవారికడకు వచ్చుచున్నది. కాఁబట్టి దీనికెట్లయినఁ గష్టపెట్టవలయును. అజ్ఞుని సంకల్పములు చుట్టుకొన్నట్టులు దీపము మీఁదికి దివ్వారుపుఁ బుర్వులు ముసరికొనునట్లు చుట్టఁబెట్టుకొని యెవ్వరికిని లొంగక గంగను గలఁతపెట్టుటకంటె వేఱుమార్గము మనకుఁ బగతీర్చుకొనుటకు లేదు." అని గూడుపుఠాణీ చేసినవి. చూచితిరా దుర్మార్గుల లక్షణములు. లోకుల కష్టములను దొలఁగింపఁజూచు భాగీరథీ ప్రయత్నము వానికి [illegible] లేదు. పట్టుపట్టుమని నడుము గట్టినవి. వాని శరీరములు మసిబొగ్గులకు గురువులు. నీలమేఘములకుఁ దాతలు. కంబళిపురుగులకు మూలకుంపలు. మిడిగ్రుడ్లు, మిట్టపండ్లు కుఱుచచేతులు, తుప్పతలలు, దొప్పచెవులు, దోనెకడుపులు, లొంటకాళ్లు [illegible]వంటి గోళ్లు.. చాలు, చిరాకుగా మీకు భయము పుట్టు వర్ణనములను గట్టిపెట్టెదను. ఇట్టి దరిద్రమూర్తులై [illegible]. వారికై [illegible]

చునే యున్నవి. సత్యము చెప్పెదను. ఇప్పు డిట్టి వర్ణనములే లోకులకు రుచి. ముఖము పద్మమును బోలునని చెప్పిన- ముఖములో రేకులున్నవా, కింజల్కములున్నవా, మిద్దెలున్నవా, పరాగమున్నదా, సరియైన పోలికి లేదు. స్వభావముగా వర్ణించుటచేతగాదు-చూడుఁడు యామినీతిలకలో - జగదేకసుందరిని శోకపాలుఁడు వర్ణించినాఁడు. ఆమెముఖము చూడఁగనే దుఃఖహృదయులకు దుఃఖము పుట్టును. సంతోషముగా నున్నవారికి మఱింత సంతోషము కలుగును. ఏడ్చుచున్నవారు చూచిరేని యేడ్చుచున్నట్లే కనఁబడును. దుఃఖమునకుఁ జెల్లెలు. సుఖమునకు తోడఁబుట్టు. ఆనందమునకు వేలువిత్తు. ఆహా! యిట్లుండవలదాయని యిప్పటికవులు పూర్వులను దెగడుదురు, పోనిండు మనము వీరిని దెగడనేల. ఎవ్వరికిష్టములైన గ్రంథములు వారిని జదువనిండు. పాపములు గంగను జుట్టుకొన్నవి. పైఁబడలేవు. వెంబడించును. ముట్టుకొనలేవు. తాఁకఁబోవును, గిల్లఁజూచును, అక్కఁదలమను. కొఱికెఁగడఁగును. ముందునడచుటకుఁ గాలాడునంతస్థలమీయవు. చేయి విదుచుకొనుటకు జేనెఁడు, లోడితేఁడు, జెత్తెఁడు సందుండనీయక క్రిక్కిఱిసి, నేఁడుగాదు, నెలగాదు, సంవత్సరముగాదు యుగములకొలఁది బాధింపఁజొచ్చినవి. మనకుఁ గష్టముల నడుమ రెండుదినములు వాడుకరైనదా సహించి వానిలో మెలఁగఁగలము. గంగకు మాత్రము పాపముల నడుమ నెన్నినాళ్లుండినను ప్రాంతముకాలేదు. కొన్నివాళ్లు సావాసముచేసిన వారు వీరగు దురన్న సామ్యము గంగయెడ వ్యర్థమైనది. పాపము! పాపము లొక్కసారిగాఁ గఱచుటకు నోరు దెఱచినఁ గంగ కన్నులు మూసికొనును. బదుకుటకు గోళ్లువిప్పి మొగము మీఁదికిఁ జేతులెత్తినఁ రెండుచేతులు మోముపైఁగప్పుకొనును. సాధనములు వెదకినది. పెరటిచెట్టు మందు పనికిరాదు. తాను సరస్వతిలోనో యమునలోనో మునిఁగినఁ బాపములు తొలఁగునా యని తలఁచెను. ఏపుట్టలో నేపామున్నదోయని తానెఱింగియున్న సమస్త నదులలో తుదకు చాటిపడియలలో - మునిఁగినది. మఱింత పంకమంటుకొన్నదిగాని తగ్గలేదు. ఎక్కఁడికైనఁ బోయి గతి, మోక్షము చూచుకొనవలయును, డొల్లపెట్టెల మేఁకులూడఁదీయు కాఱునకుఁ దనమేఁకూడఁదీసికొనుట కింకొకకాఱు కావలయును. అందఱి పాపములను బోగొట్టు దాననైనను నాపాపములను బోఁగొట్టుట కింకొరిసహాయము కావలసివచ్చినది. అట్టి మహాత్ముఁడెవ్వఁడు? పరమేశ్వరుఁడు గాక మఱి యెవ్వఁడు? గంగ యోజించినది. ఈపనికి మగవారి దాఁకఁ బోవలయునా. ఆఁడువారి బాధ లాఁడువారే తొలగించుకొనుటకై - స్త్రీలవైద్యశాలలు, స్త్రీలపాఠశాలలు, స్త్రీలసభలు, స్త్రీలకు స్త్రీలే-ఆహా! భూలోకమా! మూఁడు లోకములకు నీవు మధ్యవర్తివి. మగవారికంటెఁ బ్రతికార్యమునకు స్త్రీలే ముందు - ఆఁడుది చేయఁబూనని పని లేదు. ఉద్యోగము మొదలు యుద్ధములవఱకు - సపరికరము, సాయుధము, సవాహనము, సపతికము, సపుత్త్ర పరివారము. ఓ స్త్రీ సమాజమా! వచ్చుచున్నదానను. అయ్యో! పరమేశ్వరుని గావని యబలల వేఁడుట యేల? ఉండనీ, యెప్పటికైనఁ బనికి వత్తురు. మనమగువలను వేయేండ్లు వర్ధిల్లనిమ్ము. నిస్సందేహమయిన స్థలమునకుఁబోయి త్వరలోఁ గుదుర్చుకొనక- అగునాకాదా! ఏమో! అనుసందేహస్థలమున శిశువువల దుం. ఇట్లని తమలోనిలోపములను దలఁచుకొని- భగవంతుని నైపునకే మరలినది; దేవా నాపాపములను బోగొట్టుము. నీ సెలవుపై నేను పౌరుల పాపములను దొలగించు నుద్యోగములో గుదిరితిని. పఱువుకై చేసిన తేలుమందు తనకుఁ బనికిరాకపోయిన వతని వైద్యమేమిపనికి చేదుకాఁకరకాయను జక్కఁగా పండి యందుఱకుఁ బెట్టు వంటవాఁడు దానిందినఁజాలఁడు. ఓ సకలేశ్వరా! నన్నుఁగాంచి లోకులు నవ్వకుండఁ గాపాడుము. ఎప్పుడుదీపము సన్నగిల్లునా! యెప్పుడు చుట్టఁబెట్టుకొందుమా యని దీపస్తంభము నాశ్రయించుకొన్న చీకటుల వలె నన్నాశ్రయించుకొన్న పాపములు నానాశమును గోరుచున్నవి. కల్లుద్రాగిన వారి చేతిలోని బిడ్డవలె నున్నదానను. అలజడి యెక్కువయినది. కలగుండు పడుచుంటిని. పంకమగ్నను నన్ను లేవదీయుము. దుఃఖప్రవాహమునుండి నన్ను దరిఁజేర్పుము. అని పరిపరివిధముల దేవుని వేఁడికొనినది. రాజాగారికివ్రాసికొన్న ప్రార్థనాపత్రమునకు ముఖ్యమంత్రి యొద్దనుండి ప్రత్యుత్తరము

వచ్చినట్లు జగదీశ్వరునకుఁ జేసికొన్న వేఁడికోళ్లకు గగన సరస్వతినుండి యాక్రందికిట్టి ప్రత్యుత్తరమువచ్చినది.

"ఓ గంగాదేవి! వెఱవకుము. నీయాపదలు కాఁపురము చేయవు. వ్రేలుపైఁ గొండయెత్తిన శ్రీకృష్ణుఁడు మఱ్ఱి యాకులోఁ దేలినాఁడు. కాలగతిఁ దప్పించుకొనుటకు వశముగాదు. లోకుల పాపములన్నియు నిన్ను గాప వరపు వేఁడివలెఁ బట్టుకొన్నవి. నీది దీర్ఘ జాడ్యము. కాలమునుబట్టి స్త్రీలకు వైద్యము స్త్రీలే చేయవలయును. సందికొట్టుగల వైద్యురాండ్రను వెదకుము. పట్టెనములోని వైద్యము పనిచేయకున్నఁ బల్లెలలోఁ బడి నీరు గాలి మార్చికొనుము. మందులు మాత్రలు నీరోగము గుదుర్పఁజాలవు. ఏవేరో వల్లంతో రక్తప్రాగో సంత్రపు నీరో చేర్చిన సిద్ధురాలిని సేవింపుము. తిరుగుము. కర్మ పరిపక్వము కావలయును. ఏసీమవైద్యుఁడుగాని నవజ్వర పక్వముగాఁ బగిన రోగిని సాయంకాలమునకు లేవఁదీసి కూర్చుండఁ బెట్టలేఁడు. రోగము రొట్టుపేయును. అతి గర్వముగల దుష్టకవివలె నీకర్థము గాకుండ మాటలాడుచున్నదాననేమో, అచ్చతెనుఁగుగాఁ జెప్పెదను వినుము. కలలోనైనను బరిత్యాగచోరముగాఁ దనపెనిమిటికెదురాడక తలలో నాల్కవలెఁ బూసలలో దారమువలెఁ దోడునీడవలెఁ ద్రాడుతో బ్బనమువలెఁ జరించు పతివ్రతను వెదకుము. పతివ్రతయను మాటకర్థము, పతివ్రతకు నీకుఁ జెప్పనక్కఱలేదు. కావలయునేని వేఱొకచోటఁ జెప్పెదను. అట్టి యిల్లాలివలన నీకష్టములు నష్టమగును. కొప్పుపెట్టినదెల్లఁ బప్పువండఁజాలదు. బిళ్లగట్టినంతనే భ్రమసిపోకుము." అని మాటలు చాలించిన యాకాశవాణికి మ్రొక్కి నాకు మేలుచేయుట కేపతివ్రతకడకుఁ బోవుదునాయని గంగ చింతించినది. పతివ్రతను గుర్తించుట యెట్లు? ఏమైనఁ బరీక్షలా, పారితోషికములా? నేను పతివ్రతనని, పెద్దపెద్దలిచ్చిన యోగ్యతాపత్రములున్నవని ప్రకటింతురా? ఇంటిపైఁ జేతుబల్ల లుండునా? లేకున్న నామె ప్రసిద్ధికి లోపము కలుగునా? మహాపతివ్రత యాకులలోని పిందెవలె నడఁగి మడఁగియుండును. కన్నులేనివారే గాజుకన్నులఁ బెట్టుకొని కన్నుగలవారివలె మెలఁగుదురు. పద్మాక్షి విశాలాక్షి యని పేరులు పెట్టుకొందురు. తప్పుగాత్రయులు వ్రాయు వారికే కళానిధానుల సిద్ధత్వము నిర్ధారణచేసికొన నవసరముకలుగును. కలియుగములోనలె విపులమైన వృత్తాంతపత్రికలున్న, ఏ మూల్యకేయ విశేషవిషయాలేమి యుగవనింపా, ఒక్కరియాఱులో నొకస్త్రీ - శాస్త్రిపద్ధతి నెవ్వరికిఁ గనఁబడదు. తెల్లవారకుండ నొరులకంటఁ బడకుండ నిల్లుసేరును. అనేక తీర్థముల యత్నము చేయుచున్నారట యని తెలియఁబరచును. అదియును లేదు. అటునుండి వటికొనిరమ్మనివారు. ముందుగాఁ గైలాసమునకుఁ జని పార్వతిని దర్శించెదను. సతియని యాతల్లి కన్వర్థనామము. సర్వమంగళ, పెట్టకున్నయో యొఁ బెట్టెడు చోటైనఁ జూపును. ఎల్లలోకముల స్త్రీలను వచ్చుచుఁ బోవుచుందురు. ఆయమ్మకొలువుకూటము వార్తాపత్రికవంటిదియగును. కొంతవృత్తాంతము తెలిసికొనవచ్చునని గంగమ్మ వెండికొండకుఁ బ్రయాణమైనది.



రజతగిరిమీదికి, గంగ... ఎదురెక్కుచుఁ బ్రయాణించినది.

రజితగిరి మీఁదికి మిక్కిలి కష్టముమీఁద గంగ యెక్కినది. ఎదు రెక్కలేక తొట్రుపడినది. తాతిబండలలో దొర్లు గింతలు పెట్టి పలుచనై చక్కనివారికిఁ జిక్కుటయు సొగసే యనిపించినది. నేను గొప్పదానను, నాతండ్రి ధనవంతుఁడు, మావంశమునకుఁ గావలసినంత ప్రసిద్ధ కీర్తియునుగలవు. మేము శ్రీమంతులము అని పొంగుటకు సమయముగాదు. కార్యము సాధించుకొనఁదలఁచినవారికిఁ బ్రుద్ధిపాటుతగదు. వినయగుణము మంచిది. ఎట్లో యెక్కినది. 'అక్కయ్యా!' అని యెక్కికేక పెట్టినది. గౌరిదేవియుండు మేడ గుమ్మముకడకుఁ జనినది. ఒక్క ముసలి ముత్తైదువవచ్చి, 'అమ్మా! ఏవో పండుగులంట. నిన్ననే వైకుంఠములోనికి వెళ్లినారు. కొన్ని దినములక్కడఁ గడుపుదురు.' అని మనవి చేసినది. "కార్యార్థీ నః కుతో గర్వః." కార్యము కావలసినవాఁడు గర్వింపరాదు. సరియే పోయివచ్చెదను. మన పనిగాని వానిపనిగాదు. పోనీ తిరిగివచ్చినపుడు చూడరాదా. ఏయుత్సవమో, నన్నుఁ బిలువలేదు. ఇతర సమయములందువలెఁ బంధుగులలోఁగూడఁ బిలువకుండఁ బోవుట చిన్నతనము. పిలువని పేరంటము, వేయని విస్తరి. కాని, పార్వతిబసలోనికి మాత్రము వెళ్లి తిరిగివత్తునా. ఎవ్వరైన నారాకఁ దెల్పిరా, 'సద్దుమాడుము. శుభలేఖపంపలేదు! కానిమ్ము, ఇప్పుడొక లేఖవ్రాసి పంపుము. మీకు లేఖ పంపినాము, మీరిక్కడికివచ్చినారు, అది యక్కడకు వెళ్లినది' యని బొంకుదురు. మెరమెచ్చుల మట్టుతీకములు నాకు వచ్చును. పిలువకున్ననేమి? పుట్టినిల్లు, తండ్రి పాదదర్శనము చేసిరావచ్చును. ఒకవేళ దాక్షాయణి 'ఋట్టిపను లేకూడవు, పిలువని తావున కేలవచ్చితి' వని, అనుభవమునుబట్టి కూకలు పెట్టునేమో. కూఁతును మఱచిన తండ్రి, యెంత తొందరపనిలో నుండునో. దానికిఁ గాదు. పదిమంది చేరుదురు. నాపరితాపము తీఱుటకు దారి దొరకునేమో గుడగకొమ్ముల సందేహము తీర్చుకొనుటకు. ఇట్లని గంగ పరిపరి విధముల వితర్కించినది. చివరకు వెళ్లుటకే నిశ్చయించినది. 'వైకుంఠమునకుఁబోయినది. తిన్నగా గౌరిదేవి బసలోనికి కిక్కురు మనకుండఁ జేరినది. చల్ల చల్లగ నమస్కరించినది.

గౌరి—నీ కెప్పుడందినది. నీవు నాకంటె ముందే వచ్చియుందువని తలఁచి పిలువకుండ వచ్చితిని. లేకున్న నిన్నుఁ బిలిచియుందును.

గంగ—నే నేమియు నెఱుఁగను. మీయింటి యొద్దఁ దెలిసినది.

గౌరి—నాకు రావలయునని లేదు. క్రొత్తగా గవ్వల ముక్కఱ చేయించుకొంటిని; ప్రాఁతవి చిల్లగవ్వలు కరఁగించి యేదో పెద్ద వస్తువు చేయించుకొంటిని; ఏవో కొంటిని. వానిని ధరించునాఁటికి మీరు రావలయును. పూజకుఁ బిల్లవాని నొక్కనిఁబంపి యూరకుండఁ బలుకు. అని నిష్ఠురముగా, నిర్బంధముగా, వేడుకగా వ్రాసినారు. మీ బావలేరు.

గంగ—జట్టు విడిపోయినారు. ఆయన కెక్కడ ప్రవణ! మీరిద్దఱుఁగలసియే వచ్చిరనికొంటిని. (తనలో) ఈమె పతివ్రతల పద్దులో మొదటిది. పతిని విడిచి—

గౌరి:—ఎక్కడనో లక్షపత్రి పూజలు, సహస్ర ఘటాభిషేకములు.

గంగ—పోనీ, యీక అవుదినములలో నింటఁ గూర్చుండినఁ బొట్టగడవదు. తిరిగి రానిమ్ము.

గౌరి—పిలువ లేనట్టున్నది. పిలువనిదే యేలవచ్చితివి?

గంగ—నీయొద్దకు రావలసి, అని చెవిలోఁ జెప్పును. గంగ పలుకులు గౌరిచెవిని బడినవి. గడుసరి. నేను సుప్రసిద్ధురాలనే, లక్ష్మితోఁ జెప్పి యేమైనఁ జేయఁగలదేమో చూచెదను. నేను పతివ్రతనని గర్వముగలది. అని లక్ష్మికడకుఁ దీసికొని పోయినది.

గంగనుజూచి లక్ష్మి 'మీ నాయన నీకుఁ దల్లికంటె మిక్కిలి దగ్గఱవాఁడు. ప్రేగుండఁబట్టునా. పిలువఁగానే వచ్చితివి. చాలసంతోషము.' అనినది. గంగకు వింతయైనది. ఇదియేమిటి, నే ననుకొన్నదే. అని లోలోన నవ్వుకొని 'నేనొక్కచోట నుండునా, పిలుపు నాకందలేదు.' అని పలికినది. లక్ష్మి తనలో "వట్టి పిలుపులందవు. ఏ యూర్మికలోఁబంపినపు డందును." 'నేనిపుడేమియన్నను నాకు గజ్జెలపట్టెడ చేయింపలేవని కోపముచే ననుచున్నట్లు తలంతురు, కొందఱున్నారు. తాము చీర

చేయించుకొన్నపుడు తమ భార్యలకుఁగూడ నొకటి చేయింతురు. తమరు దండకడియములుగాని మట్టెలు మంగళసూత్రములుగాని చేయించికొన్నపుడు తమ భార్యలకింకొక జత దానితోపాటుగానే చేయింతురు. మా యింటిలో నట్లుగాదు. తమ సొమ్ముగాదు. కాకపోయినను మాకుఁబెట్టునప్పు డెంత మెప్పితమైనను వచ్చును. ఏతిరుపతివారో కిరీటము, ఏశ్రీరంగమువారో హారములు, ఏకంచివారో రత్నములు సమర్పింతురు. అపత్నీకునికైనను విశిష్టకట్నములవలె నొక్కరి కీయఁగూడదని కొందఱు, జామాతలతోఁ గూడఁ బోగుపోట్లకాయలావుది- యొక్క నాలుగుమూరల గడ్డమో రెండు తులముల యెత్తుమట్టెలో, కన్నుల నీరు తుడిచిన నిదర్శనంతే- అని కొని- సరి తెలిసినది. 'నీవువచ్చిన కార్యము- ఈదినములలో మాపాతివ్రత్యము, ప్రాతపడింది పనికిరాదు. ఆనాఁటికి మేమే- ఇపుడందఱు నేనని నేనని లేచుచున్నారు. కుక్కకాలు విప్పులవిడిగా లేచినవి. ఆసతీపతుల యొక్క ఆసహాయానము- ఆసల్లాపము- ఆదినవు- ఆవుచితవేషము వేఱు- మేమే దో మూలఁబడి యుండువారము- మమ్మెవ్వరు చూచెడువారేకారు. మాకోడలు సావిత్రికిఁ, బైకిఁ దెలియనీయక గుట్టుగానున్నను, దానేదో కొంచెము కొమ్ముమీఁద కొంగను బడఁగొట్టెదనని గర్వమున్నది. నేనంటినా- కోడలిగుణము లత్తకు నచ్చవనియందురు. పైకి మేము శాఖాభేదములు పాటింపము. స్త్రీలని పురుషులని యెచ్చుతగ్గులు మాకు లేవని పలుకుచున్నను గౌరవము మాత్రము స్వపక్షమునకే మాలుచూపుమండుట తెలియుటలేదా. కనుఁగొనవలయును. గంగమ్మకూఁతురా! మేమీకాలపువారముగాము. మాకట్టు మాబొట్టు చూచి పడుచుకాఱువాండ్రు నవ్వెదురు. మామాటలు చెల్లవు-మాకాలము గడచినది. పేరు పెద్దతనముగాని కార్యములు మాపాలఁగావు. మేము తెగించి, యెంతచదువున్నను, భర్తలతో సభలకెక్కుటకు, ముసలితనములోఁ గూడ జంకే. పతివ్రతయనఁగాఁ బతితోఁ గూడ నుండుట యేవ్రతమఁట. అనువ్రత- యనఁగా నతఁడెక్కడకుఁ బోయిన నక్కడికొల్లఁగూడ బొక్కి-సావలె వెంటాడుట యఁట. మీవదినె నడుగు; ఎన్ని యర్థములు చెప్పునో,' అని యుపన్యసించిన లక్ష్మి మాటలలోఁ గోడలును నిందించుట-తాను జల్లఁగఁ దప్పుకొనఁజూచుట- కని పెట్టి గంగ వీరివలనఁ బని సాగదనికొనియెను.

కుంకుమబరణి చేతఁబట్టుకొని సావిత్రివచ్చి గంగకు బొట్టుపెట్టి 'మామగారికి ముసలితనములో సొగసు లెక్కువ యగుచున్నవి; సాయంకాలము పీటలమీఁదఁ గూర్చుందురు. నలుఁగులు రాహుకాలము రాకుండనే మొదలుపెట్టెదము.' అని చెప్పుచుండఁ దన్నుఁ గూర్చి కోడలు వేళాకోళముచేయునేమోయని లక్ష్మి పని కల్పించుకొని లోనికిఁజనినది. సావిత్రి, గంగతో, 'నీవు చిన్నదానవైనను పెద్దదానవైనను- ఇంటి యాఁడుబిడ్డవు- ఎల్లపుడు నింటనుండు కోడలికి నాకొక్కనగ లేదు. ముసలము తెద్దువవు, అత్తగారికి ముక్కులో ముల్లనరు- మగవారికి ముసలివారికి నగలేమిటి! మీ నాయన నంటినని కోపమువలదు; నీవెఱుఁగవా! అలువది యేండ్లవాఁడు. రెండవ పెండ్లి చేసికొని బారసాల పీటలపైఁ గూర్చుండినట్లు, మామగారు పీటలమీఁదఁగూర్చుందురఁట- నలుఁగులఁట, నగలు ధరింతురఁట- కావ్యనీరధి బిరుదమును నాకుఁ బంపితురిచ్చుచున్నారు. మీ రాన్నాఁటికి రమ్మని యందఱకు నుత్తరములు వ్రాయువారివలె, నగలుచేయించి యిచ్చువారొకరు, ధరించు తామొకరు, శుభశోభలా! దీని కగున్యయమైనను దమడగాను. అందఱు గౌరవముగా నీయుత్సవజ్ఞాపకార్థము కట్నములు, కానుకలు, చదివింపులు- లక్షలు ఎం-లధనము ప్రోగుచేసి, ధర్మకార్యములఁట- దురాచార నిరాసకములఁట. ఇట్టి వేడుకలకు రమ్మనిన వీరు తగుదుమని పోయి యలంకరించుకొని యున్నతస్థానమునఁ గూర్చుండి లోకులు పొగడు పొగడికలకుఁ జెవియిచ్చి వినుటయెట్లు? పోనీ, ఇంట నుండలుగు మన్నది. లక్ష్మీవంకులు- ఆపూలధనము లోనికిఁ దామొక్క చిల్లిగవ్వ, తమ కప్రార్జితము- పోనీ ఒక్క నెలకు బీదవిద్యార్థిజీతము- మాకాయుష్యము, మాకారోగ్యము- ఊరందఱును దమ్ము బ్రహ్మరథము పట్టుచున్నపుడు సంతోషమా, నాకెందుకు- మీకీ వ్యయమేల? యనిమాటవ్వరుపక్కైన- ఇట్టి వారొక్కరి నాక్షేపింపుటయా. ధంకామీఁద దెబ్బకొట్టి శిశుపాలుఁడు తెగవేసి యడిగినాఁడు, ఏమయినను గాని యాతఁడే నాకు నచ్చినవాఁడు. వదినవో మఱఁదలివో, నిన్నుఁ

బాగ చెడను. రమ్మనిన సభలోని కెట్లువచ్చుటకు వీనకు పుట్టినదమ్మా తల్లీ! లోకోపకారకమైనట్టి పెద్ద సభ జరగుచున్నప్పుడు వీరు - నా కిట్టివి నచ్చవని యేమూలనో కూర్చుందురు. పని యున్నదని గ్రామాంతర ప్రయాణము పెట్టుకొని యభిలాషపడువారినిగూడ దీసికొని పోదురు. ఆహా, లోకమా!' ఈవిధి సంభాషణము గౌరి వినియు విననియట్లున్నది- సంభాషణము ముగియు నప్పటికి 'బ్రోలెడంత తంతు ముందు బెట్టుకొని యింటికైన వారే యిక్కడ గూర్చుండిరి బని యెట్లుజరగును రండు-' అని లక్ష్మి మరలవచ్చినది. ఎక్కడనుండియో నారదుడు వచ్చినాడు. ఈపురుషుడు లేనిదే కథ కెన్నటికి తుద మొదలు కనబడదు. నందరకు నమస్కరించినాడు. తనలో, మూడు కోట్ల దేవతలందరకు- నాలుగె ట్లిమిడినవి? మూటికేగాని నాలుగింటికి కానిపోయము లేదాయని విచారించెను.

గంగ—అల్లుడా, మేనల్లుడా. తాతగారింటనే ఫలాహారముల గడి పెత్తనము నీకువచ్చిన దమకొంటిని.

నార—నాకిదియే పనిగాదు. డోలుమీద దెబ్బపడినంతనే వచ్చి వాలుదునా. కలిగిన వారియింట గడియ గడియకుం బందుగుడే.

గంగ—మఱి యేలవచ్చితివి?

నార—మఱి నీవేలవచ్చితివి?

గంగ—నీకు దెలియకుండునా, నన్ను వేళా కోళము.

నార—ఒట్టుపెట్టు. నేనేమియు నెఱుగను.

గంగ—నాలోడే.

నార—ఛీ! అత్తా! ఎట్లీగి మరల జెప్పుము దునా. అది మనుష్యులపద్ధతి. నదిలో స్నానముచేసి వచ్చు స్నేహితునిజూచి స్నానముచేసి వచ్చుచున్నారా? అందురు. అన్నము తినుచున్న వానిని జూచి భోజనమగుచున్నదా? అందురు. మీరు నలుగురును గూడి యున్నారు. ఏదోవింత గలదని తలచితిని.

గంగ—చెవిలో జెప్పుచున్నది.

నార—చింతకాయలు పట్టుకొన్నావు. నీకేమి పార్వతమ్మగారు, మాయవ్వ- మాయమ్మ- అందువారికి- అందులో నీవు - దేవతలకు దేవతలు. పతివ్రతలకు బతివ్రతలు- చెప్పవలసినది లేదుగదా- మీరు మిక్కిలి స్త్రీలకు స్త్రీలు.

గౌరి—నారదా! నీవు తీరగలేని తంత్రీవార్త గాడవు. నీచెవిని బడకుండ నుండదు.

నార— అమ్మా! మీరును మామేనత్తగారివలె ననుచున్నారు. నేను క్రొత్తగానే వినుచున్నాడను.

గౌరి—మేము ముసలివారము. కాలముచెల్లినది. ఏదో మిమ్మమీద మాపాతివ్రత్యము బరీక్షించుటకై గంగ వచ్చియున్నది.

గంగ—అక్కా! నాబావగారి నేర్పడు గాం బోలు- ఏ చెడ్డది? మిత్రేమి, నేనేమి, పరీక్షలేమి! గగనవాణి లేదా.

నార—(తనలో) "వృద్ధనారీ పతివ్రతా" నవ్వుకొని, మీకు వచ్చిన పేరేదో యిదివఱకేవచ్చినది. అడుసు త్రొక్కనేల- కాలుగడుగనేల- మీరీ పనిలో దిగవలదు.

గౌరి—ఆ! ఆ! చెల్లెమువంటిది ప్రాయ్య- చెఱుం

నార—మిమ్ము నే నెఱుంగుదు- కావుననే నేను మిమ్ము తప్పుకొమ్మని చెప్పుచున్నవాడను. గోపాలాచార్యులుగారని యొక వైద్యులుగలరు. అతనినే యేసభకును సభాధిపతిగా బిలుచుచున్నప్పుడు, 'నేనేదో కొంతగజ్జిగట్టి యుంటిని. బైటికి రావలసినవారు బుద్ధిమంతులు చాలమందియున్నారు. ఈసారి వారిని బిలువుడ' డని చెప్పినారు. కాబట్టి, యింక మీరీ లోకములో దలలెత్తుచున్న కుట్ర జట్టును లేవదీయవలయును

గౌరి—పోనీ నేనుగాను. మీయమ్మగాదా- మీ యవ్వగాదా.

నార—నేను దప్పుచెప్పలేదు. మీరు ముగురమ్మలు- చాల పెద్దమ్మలు.

పార్వ—కొడుకా! నీయభిప్రాయమేమి?

నార—అమ్మా! నీవు రాకు- నలుగురితో నారాయణా. నేను మాయవ్వలతో, ఘనుడనను గనుక. మీరందఱు బతివ్రతలే యగుదురు, కాకపోవుదురు, ఈకార్యముమాత్రము మీవలన గాజాలదు.

గంగ—నీకడుపుచల్లగ, వీరిని మనచేతిలోనివారిని- ఇట్లు జగద్విదిత ప్రభావముగలవారిని దాఁచుకొందము. ఎవ్వరివలనఁ బ్రస్తుతకార్యము జరుగునో తెల్పుము.

ముగ్గురుతల్లులును జేతులెత్తి-'ఇంకొక్కమారైనను వాఁగు- ముందు మామీఁద వైరమెత్తి పుట్టవలయును.'

నార—అక్కఱలేదు- స్పష్టముగా నున్నది.

గంగ—ఎవ్వరామె?

ముగ్గురమ్మలు—ఊఁ; పట్టినమాట నేము విడకుండ నున్నామా?

నార—మీవలె మిట్టలమీఁద మేడలమీఁద దిరుగునదియైన మీకుఁ దెలిసియుండును.

ముగ్గురు- ఎవ్వరయార్య! అంత కూరఁబడిన నారలు గట్టి యడవులు పట్టియున్న పతివ్రత?

నార—అమ్మలారా! భూలోకములో.

ముగ్గురు—ఆ! మనుష్యస్త్రీలలో?

నార—అగునమ్మలారా! భూలోకములో- మనుష్యస్త్రీలలో-'దుంపలు, తూండ్లు దిని యడవులవెంటఁ దిరుగుచున్నది. అత్రిముని యిల్లాలు! అనసూయ' మహా పతివ్రత!

ముగ్గురు—(తమలో) అనసూయ నెఱుఁగ కేమి? రామాయణములో వచ్చినది.

నార—అగును, అనసూయ.

ముగ్గురు—సీతకు నలుఁగుఁబిండి, మెఱుఁగు బిళ్లలు చేసి యిచ్చినది.

నార—ఆమెయే- ఆమెయే- అత్తరువుల కొమ్మవలె మీకుఁ దోఁచుచున్నది. రాక్షసాంగికరణమను కడియ మిచ్చినది యీమెయే.

ముగ్గురు—ఎఱుఁగుదుము. చెప్ప నక్కఱలేదు. జానకీ పరిణయ నాటకములో.

నార—మీ కెఱుఁగ కేమి. నన్ను క్షమింపుఁడు.

ముగ్గురు—మంచిది- నీవు నడుమఁ ద్రోపుడుగాఁడవు కలవుగదా! మంచిది, మానవమానవతి మాచేతఁగాని పని చేయఁగలదని నీవు తలఁచుచున్నవాఁడవు- కాని చేయింపుము.

నార—అందుకే క్షమింపుఁడని కోరితిని. మిమ్ము గాదని యెన్నఁడును గాదు. మీరూరకుండుఁడు- మీరీ పనికి రావలదని మొదటనే యంటిని.

ముగ్గురు—కానిమ్ము; ఏమట్టిపిల్లిగాని, ప్రాని పిల్లిగాని యెలుకను బట్టుట ముఖ్యము. దీని పర్యవసానము మాకుఁ జెప్పవుగదా!

నార—మీకుఁ గోపమువచ్చి నట్లున్నదే.

ముగ్గురు—లేదు, లేదు.

గంగ—అమ్మలారా! యీదీనురాలికి సెలవిండు. నేను గార్యము సాధించుకొనఁ బోయెదను. నారదుని బట్టి మీరు సాధింపుఁడు. నాకు సందుదొరకినది.

అని గంగ వారి సమ్మతి గైకొని భూలోకమునకుఁ బోయెను.

నారదుఁడు ఉత్సవసమయమునకు విష్ణుమూర్తి నాగలంకారము చేసికొనుచున్న తావునకుఁబోయి 'తాతగారు! లక్ష్మిగలవారికి నాలుగు చేతులున్నను, ఇరువది గాదు ముప్పది వ్రేళ్లున్నను మురుగులు, ముంజేతిగొలుసులు బొట్టనవ్రేలు మొదలుకొని బటువులు విద్దెటుంగరాలు, చుట్టాలు, కవుకులు, పెట్టుకొనవచ్చును. భూలోకములోఁ గొన్నికులములుగలవు. వారు జన్మములోనుండి స్త్రీపురుషులు స్థూలశరీరముగలవారు. మగవారికేమిగాని స్త్రీలు మీవలె నలంకారప్రియులు. నిర్భయముగా వారికిఁ బరిమాణాతీతములైన నగలు చేయించి పెట్టుచున్నారు. కొన్ని రోగభూములలో బోఁడుకాలికిఁగూడ వారు కడియములు చేయించుచున్నారు. మీకు మీసములులేవు. గనుక ముత్తెముగల కమ్మిగాని యడ్డబాసగాని బాగుగా నుండును. గద్దాల భైరవులు, మహాదేవాదులకు వికారముగా నుండును.' అని హేళనముచేయుచు దగ్గఱఁ గూర్చుండెను.

వైకుంఠమునుండి గంగ మెల్లఁగా దిగుచున్నది. భూమికి సమీపించినది. ఇంతలో నాలుగైదునాళ్లు, పండుగలు, వేడుకలు, కాలక్షేపములు, పంపకములు, విందులు జరిగిపోయినవి. గౌరి, లక్ష్మి, సావిత్రి వరల నిట్లాలోచన సభగావించిరి. మన యొద్దకువచ్చినది మన చేతనగునో కాదోచూడకుండ నారదుని మాటలువిని గంగ

భూలోకములోని పేరంటాండ్ర దగ్గఱకుఁ బోయినది. తనకుఁ జిన్నతనము గదా. అనసూయ యెంతపతివ్రతయో చూడవలయును. ఇతరులకుఁ దెలియరాకుండ గంగను వెంటాడి చూడఁబోవను రండని యొకరి నొకరు పిలుచుకొని చప్పుడుగాకుండ మనుష్యలోకమునకు దిగిరి. అత్రిముని యాశ్రమములోనికి గంగాభవాని జేగినది. 'ఆశ్రమము సమీపమున మనుష్యులు కనఁబడుదురా? ఏదయిన పనిమీఁద గొప్పవారిని జూడఁబోయినవారు తమంతట తాము గోత్రనామములు చెప్పుకొనుచుఁబోయి దర్శించుట యీభూలోకములో మర్యాద గాదు. మధ్యవర్తి యొక్కరు తీసికొనివెళ్ళి చూపించి వీరు వీరని చెప్పి పరిచయముకలిగించిన మీఁద, రెండవసారి యెప్పుడు వెళ్ళినను బెత్తెఁడు చీటి ముక్క వ్రాసి లోనికిఁ బంపినఁజాలును. నన్నుఁ దీసికొనిపోయి యెదుటఁబెట్టి చెప్పువారెవ్వరు? ఉభయుల నెఱిఁగిన నారదుఁడుండవలసినది. పోనీ, నేనే పర్యనము చేసెదను. వీరు మహారాజులు, ధనవంతులు, నరులపై గొప్పయధికారులును గారు. వీరికి గుమ్మములో, సేవకులు లేరు. నేను వారిచేఁ బొగడించుకొనవలసినపని లేదు. నా గొప్పలు, నాయుఱుకులు పరుగులు వారియొద్దఁ గనఁబఱుపనవసరము లేదు. నేను గ్రంథము వ్రాసితినా? నా గ్రంథము పఠనార్హమని వ్రాసియిమ్మని, తప్పులతడికె నొప్పులకుప్పయని, పొగడించుకొనవలయునా! నేను జనోపకారకమైన యే పెద్దపని చేసెదననియు లేదు. నా విరోధులనుండి తప్పించుకొనుటకు నారోగము కుదుర్చుకొనుటకు వారిపాదముల పైబడుటకు— సమయములు, మధ్యవర్తులు, రాయబారులు, నక్కఱలేదు. ధర్మవైద్యశాలలవారు ప్రాణాపాయకర రోగములకుఁ జికిత్స చేయుటకై వేళపాళలు చూడరు. ప్రతిక్షణము సిద్ధముగా నడుము కట్టుకొని - యే సమయములో నెవ్వరు పిలుతురోయని - రాత్రి ప్రక్కపైఁగూడ సన్నాహముతో నిద్రింతురు. అనసూయ మహాత్మురాలు. అత్రి మహాతపస్వి. నన్నుఁ గాంచి కొంచెమైనను గౌరవింపరు,' అని కోరికగలగొడ్డువలెఁ దనచుట్టునున్న పాపములను దోలుకొనుచుఁ జేతులతో ముసరికొనుచుఁ బర్ణశాలదాపునకు నడచినది.

ఎండలు తీక్ష్ణముగాఁ గాయుచున్నవి. అత్రి కమండలువులో నీజలము చెల్లినది. మరలఁ గొంచెము నీరు త్రాగవలయునని- యాచమనము చేయవలయునని తలంపుగలిగినది. భార్యను నీరుతెమ్మని యానతిచ్చెను. ఉటజములో (పర్ణశాలలో) నీరు లేదు. వెదురు బిందెలో నీరుచుక్కకూడ లేదు. చెలువులా, నూతులా. నాపతియాజ్ఞ నెట్లు నెఱవేర్తును? నీరుకోరెను, కోనేరు చాలదూరము; ఏఱు కడుదవ్వు, తెల్లవాఱుజామున నదికి వెళ్ళివచ్చువారము. ఈరెండలో నడువఁజాలను. ఎక్కడనయినను నీరు వెదకవలసినదే. పెనిమిటి మాటకుఁ బ్రతిచెప్పుటగాని, బహిష్కరించుటగాని కూడదు. నీరే ప్రాణాధారము. దానికై వెదకెదను. అని పతివ్రత కలశము పట్టుకొని యీవలకువచ్చి, చుట్టు ప్రక్కల మువల నయిన యాచించి తెచ్చెదను. ఉదయమున లేనినదులు ప్రవాహములు నేనెఱుఁగనివి యీ యడవిలో నెక్కడనుండి యిప్పుడు నాకోసమెవ్వరు తెత్తురు. అని దీనవదనముతో రాతిక్రింద బండక్రింద వంగిచూచుచు, చెవియిచ్చి వినుచు గన్నుదెఱచి చూచుచుఁ దిరుగాడుచుండిన పతివ్రతాతిలకమును గంగ దర్శించినది. ఆమె మొగము, తలంపులు, పెదవులు తడపుకొనుట, మెల్లగ మాటలాడుట, కనిపెట్టినది. 'అమ్మా! నమస్కారము. నీవేమి వెదకుచున్నదానవు. నాతోఁ గొంచెము సెలవిమ్మా' అని గంగ ప్రార్థించెను. 'నాపతి నాదైవము. ఎంతకష్టపడియైనను వారి యాజ్ఞ గావించుచుందును. ఇది నా వ్రతము. నేఁటివఱకుసాగినది. ఇఁక దానికి భంగము రానున్నది. జలము తెమ్మనిరి. ఇంట లేదు. ఎండమిక్కుటముగానున్నది. నీరు త్రావకున్న నొకప్పుడు ప్రాణహాని, సంకల్పాదుల కాచమనమునకు లేకున్నఁ గర్మహాని, యెట్లురా భగవంతుఁడా యని చింతిల్లుచున్నదానను. ఎక్కడనైన దొనయున్నదా? సెలయున్నదా? తాతిగుంట కనఁబడునా? అని తిరుగుచున్నదాన.' ఇట్లని పతివ్రత తనకుఁగావలసిన విషయము తెల్పెను. 'దీనికై మీరు శ్రమపడవలదు నేను దెచ్చెదను. ఆ పాత్రమిటు తెండు. నేను తేఁకవచ్చునా? యనిచేయిచాఁచెను. 'సరిసరి, మీకంటె నాకాచారమా?' మీకేల శ్రమ? మీతో నేను వచ్చెదను.' అని యనసూయ యుపచరించినది. ఇటురండు. ఈ తాయిదొరలించిన మీకుఁ గావలసినంత జలము.' అని చేతితో నొక్కపడుకుఁ దిరుగవైచినది. ఆవంతలో నెక్కడనుండి లేచినదో, జలజల-గలగల- ప్రవాహము!



ఎక్కడనుండి లేచినదో, జలజల - గలగల -
ప్రవాహము ! ... ఒక్క జెలలోనుండి.

ఒక్క జెలలోనుండి - అద్భుతము ! తొలుతవచ్చిన కళ్ళలము తొలఁగనిచ్చినది. పిమ్మటవచ్చిన కలకనీరు విడిచినది. తర్వాత తేటనీరు రాఁగాఁ బాత్రము పట్టి యనసూయ నిండించి, యంత ముఖముచేసికొని -'చల్లని తల్లి మీరెవ్వరో తెలిసికొనవచ్చునా ? నావలె మీరును మిట్టమధ్యాహ్నమున రాఁగతంబేమి ? రండు నీరుకొని పోయి నాభర్తకిచ్చి యాశ్రమములో మాటలాడుకొందము-' అనివేఁడినది. 'తల్లీ! నేను దీనురాలను; అయోగము చేతనున్నను గొట్ట జాలనిదానను, కొట్టుటకు స్వాతంత్ర్యము లేనిదానను, గంగను. నన్నుఁ బాపములుమట్టుకొని బాధించుచున్నవి. ధర్మశాస్త్రము గర్వవాక్యములు చూడుఁడు. ఒక్కరు తన్నుఁగొట్టినఁ దానుగొట్టందఁట. తనకు మొత్తివెట్టుకొనవలెనట. మరలఁదామే చెప్పను. కొట్టినదానికంటెఁ గొట్టెదననుట గొప్పనేరమని. నాస్థితిఁజిత్తగింపుఁడు. ఆకాశవాణి, మహాపతివ్రతవలనఁ గాని నీకు వచ్చిన యీ బాధ తీరదనిరోను.

నారదుని వలన మీమహత్త్వము తెలిసికొంటిని. మీ దర్శనమే పనిగా యీయెండలో వచ్చుచుంటిని.' అని విన్నవించిన మిన్నేటికి 'హే గంగే! మంగళతరంగే !' అని యనసూయ నమస్కరించి, 'అమ్మా! నన్ను క్షమింపవలయును. నేనెంతటిదానను. నా మహత్త్వమెంత ! కొడుకులా ! కొమ్మలా ! ధనమా! ధాన్యమా ! యిల్లా ! వాకిలియా ! ఉందురు మహాపతివ్రతలు. వారులేనిదే లోకము నిలువదు. వెదకఁబోవచ్చును. నేనశక్తురాలనైనను నాకు నీవు చేసిన యుపకారమునకై కొంతసేపు మాకుటీరములో నిలుపుకొన నిచ్చపుట్టుచున్నది. నాతో రావలయు' నని కోరినది. 'ఓజననీ ! నీకంటె వేఱు మహాపతివ్రతలుందురు. లేరుందురు. నారదుఁడేమియు నాలోచింపకుండ మిమ్ముఁజెప్పలేదు. నాకార్యము దీర్చుటకు మీరే సమర్థులు. నామనోజవమట్టేయున్నది. నేను వేఱొకరిని నమ్మలేదు. "అన్యథాశరణం నాస్తి త్వమేవ శరణంమమ." నాకు వేఱుశరణము లేదు.' అని గంగపలికి చేతులు జోడించినపుడు, 'నేనల్పురాలనైనను నాయందు నీకున్న విశ్వాసమైనను నాకుఁ దోడ్పడుముగాక ! నాకుఁ గావించిన యుపకారమునకైన నేను ప్రత్యుపకారము చేయయత్నించుట నావిధి. చూచెద'నని కాలుసేతులు కడిగికొని యాచమనముచేసి, భర్తను మనస్సునందలంచుకొని పుడిసెఁడు నీరు చేతఁబట్టి - 'ఓ పాపములార ! నేనే పతివ్రతను - నాదే సత్యవాక్యము - అని నారదాదులు తెలిసికొన్నది వ్యర్థముగాకుండ మీరు నశించి భస్మమైపొండు. మీదుష్కార్యములకు ఫలమను భవించి పెద్దల సత్యవాక్యమును నిలువఁబెట్టుఁ' డని కన్నులు మూయఁబోవునప్పటికే కొన్నిదూరముగాఁ బాఱిపోయినవి, కొన్నితొలఁగఁబోవుచున్నవి, కొన్ని మమ్మొకరేమిచేసెదరని నిర్భయముగా నక్కడనే పండ్లిగిలించి చూచుచున్నవి. కన్నులు విచ్చినీరు గంగకుఁ జుట్టును జల్లినది. అల్లంతదూరమునఁ జిటచిటమ్మను ధ్వని వినఁబడినది. కొంతదూరమునఁ బటపటమను శబ్దము వినవచ్చెను. గంగచుట్టును ప్రేలాపన నిప్పు

మంటలు లేచినవి. అనేక విధములుగా శాపము లన్నియు భ్రష్టలైనవి. బూడిదపోగయినది. నీళ్లుగారుచున్న గంగకు దలగడుగుకొన్నట్లు శరీరము తేలికపడియెను. గంగకు సంతోషము పట్టఁజాలకుండఁగల్గెను. "శారదుఁడు నాకు మహోపకారి. నాకు నీవు తల్లివలె నష్టపడి నన్నుఁ గాపాడితివి. నీకు నేను కృతజ్ఞురాలను. నీ మేలు మఱవను. మీపర్ణశాలకు దాపుగ నీజల ప్రవాహ మెల్లప్పుడుఁ బాఱుచుండును గాక; ఇది మీస్నానపానముల కుపయోగించును గాక; దీని నిట్లుండ నిమ్ము. నీవర్ణనమైనది, కృతార్థురాల నైతిని. సెలవిండు. నేను బదరీతావులకుఁ బోవలసినదానను, ఒక్కచో నిలుచుట కష్టము, నాకుఁ ద్రిప్పట యెక్కుడు. నా కాలు నిలువదు. నాయనగారికి నా నమస్కారములు నివేదింపుము." అని పడిపడి దండములు పెట్టి గంగ వేంచేసెను. అనసూయ తన భర్తకడకుఁ జని సవిస్తరముగ జరగిన దానిం జెప్పెను. ముగ్గురు శక్తులును మూతులు విఱిచికొనుచు నిజనివాసములకుం జనిరి.

సోదరీమణులారా! ముల్లోకములు ముట్టుకొన్నవి. సత్యలోకములో సావిత్రిమూలమున వైకుంఠములో లక్ష్మీకారణమునఁ గైలాసములో గౌరికతమున-అనసూయపైఁ గసరుపుట్టె - అసూయలేచి - అహంకారము మెండై పొగ రాఁజుకొనఁ జొచ్చెను. సావిత్రి - తిండితినక, నిద్రపోక, అనసూయపైఁ జూపోపమిచే సెగరోఁజుచుఁ జిక్కులు పెట్టుటకు మార్గములు వెదకుచుండెను. తనయింటిలోనున్న దుర్వాసుఁడు మొదలైన తలతిక్కమునులపద్దులు తిరుగవైచినది. అన్నెముపలి - అట్టెపడుము కాకుండ వడితరము వానిని బిలిచి - 'నీవు నిర్భయముగ భూలోకములో అనసూయయొద్దకు వెళ్లి యెన్నివిధములనైన బాధించి చిక్కులు పెట్టి చీకాకు పఱచిరమ్ము. ఎట్లయిన వంచించి రావలయును.' అని పంపిన మునివచ్చి - అత్రిమునికిఁ బ్రక్కవైచి పండుకొన్న తరువాతఁ దొడమీఁదఁ గాలు పెట్టి నిద్రపట్టుటకై మెల్లఁగ నెత్తుచుండిన సమయము గనిపెట్టి, 'అనసూయా! భిక్షాం దేహి. ఆఁకలి, ద్రేపులు ఘూఁడుచున్నవి. గొంతుక యెండిపోవుచున్నది. నాలుక పిడుచగట్టికొనిపోవుచున్న'దని యెండు నాలుకతో నఱచెను. ఈవలకు వచ్చుటకుఁగాని నవ్వుచున్న దానవని యణఁచుటకుఁ గాని సమయముగాదు. కొంతజాగుచేసివచ్చినది. మునికోపగించి తలలోని యొక జడను పెఱికి నేలఁ బెట్టికొట్టెను. దానిలో నొకరాక్షసుఁడు పుట్టి నోరు తెఱచికొని పళ్లెరములో నన్నము పెట్టుకొనివచ్చు పతివ్రతపై నట్టహాసము చేయబోయి వెనుకకుఁ దగ్గి-దండము నేలఁగొట్టి మునిమీఁదనే పడి గోళ్లతోను గోఱలతోను జీరిచంపి శవమునుబట్టుకొని యెక్కడికో పోయెను. సావిత్రికి గర్వభంగమైనది.

పార్వతికూడఁ గొంత చిన్నతనపుఁబని చేసినదని చెప్పుకొనుచున్నారు. అది చెప్పుట నాకు సిగ్గుగానున్నది లోకమాత యిట్లుచేయునా! ఏమిచేయుదును? [illegible] చరిత్రములో శివుని గౌరిని నాటకాలసూటలోఁ బెట్టితిని. శివరాత్రి మాహాత్మ్యములో శివునిచే గంజాయిపత్రి పీల్పించితిని. దేశమెల్లనాయు నెట్లుచేయించిన నట్లుచేయుటకు సిద్ధపడు వీరు సర్వేశ్వరులని యెంచి లోకులఁగూటలనే నేను నాడింపకున్న మూర్ఖులు నన్ను నిందింతురు గావున - ఊఁ! మీరట్లు తలంపవలదు. పార్వతి మట్టయినది. గంగ చేపలది - కృష్ణుఁడు గొల్లవాఁడు - అరుంధతి మాలది. ఇట్లని చెప్పువారిని, గావనిన నీకేమి తెలియునని కొట్టవత్తురు. నేను వ్రాసినదాని నెవ్వరయినఁ జదువవలయునను తలంపే నాకున్న - వారని నట్లే యనవలయును. నిజమాడిన నిష్ఠురము. మూర్ఖులే కారు. ఒక పండితుఁడు. 'కాళిదాసుగారు రాజులేని సమయములో భోగముదానియింటిలో-' అనియేమో కథ చెప్పుచున్న నేను నవ్వితిని. ఒక్క కాళిదాసుగాదు; ఇద్దఱో ముగ్గురో యున్నారని చెప్పుదురు. వారికాల నిర్ణయము తేలక చరిత్రము తెలియక తలక్రిందుపడుచున్నారు. కాళిదాసేమి భోగముదానియింటిలో నిక్కెమి-యంటిని. అట్లయిన భోజచరిత్రము - అక్షరలక్షలు - అబద్ధమేనా-నీది వెఱ్ఱితనము. అనిపదిమందిలోఁ దిట్టినాఁడు. ఆయన తిట్టినకొలఁది నాకునవ్వు. పిట్టకథలు నమ్మినట్టులు సత్యకథనమును లోకులు నమ్మరు. తెనుఁగువారు-అఱవవారు నిట్టికల్పితకథలు చాలఁ దెలిసిన వారుకలరు. అత్రి తనయిల్లాలితొడలపైఁ బాదములుంచి పండుకొనియెను. ఆసమయమునఁ బార్వతి తనమగనియొడలి భూషణములలోని యొక పామును దీసి సేవకుఁడగు ప్రమథుని చేతికిచ్చి వారి మీఁదఁబడవేయుమని పంపినదఁట. ప్రమథుఁడు మెల్లగాఁ దాఁచును అనసూయమీఁది

కొప్పు వేళ్లు విడిచిపెట్టెనట - సర్పము మెడమీఁదికెక్కి మొగముమీఁదికిఁ బడగెత్తి తొంగి చూచుచుండఁగా నాయమ్మ కనిపెట్టి నిర్భయముగఁ గదలక మెదలక యున్నది పూవులమాలయై మెడలో నల్లె పడియుండెను. నిద్రనుండి లేచి అత్రిముని యీమాలయెక్కడిదని యడిగెను. గౌరి పంపినదని దానిని బాముగా మార్చి తోలి వేసెనఁట.

లక్ష్మి ధనగర్వముచే చేయించిన పనియును వమ్మయ్యెను. ఆమె తనకుమారుఁడగు మన్మథుని, వసంతుని తోడిచ్చి పంపి, అనసూయకు మనోవికారము కలిగింపుమని ప్రోత్సాహపఱచెను. ఈనడుమ నొక్కచేపరాలు తన ముగ్గురు బిడ్డలతో నెక్కడనుండియో వచ్చి యత్రిముని యాశ్రమము దగ్గఱ నిర్భయముగా నుండు నని చెట్లనీడఁ గూర్చుండెను. ఆబాలురను గాంచి అనసూయ నాకు బిడ్డలు లేరు. పుత్రులుగల తల్లిదే యానందమని మనస్సునఁ గొంచెము విచారము నొంద, దానిని భర్తయెఱిఁగి నీవు విచారింపకుము. నేను బదరికాశ్రమమునకుఁ జని నారాయణమూర్తిం గూర్చి ఘోరతపంబొనరించి పుత్రులంబడయుటకు వరము గొనివత్తునని తన యిద్దఱు శిష్యులను, "అనసూయకు సహాయముగా నుండుఁడు, ప్రాతఃస్నానములు సల్పించుకొనుచుండుఁడు" అని ఆశ్రమము విడిచి యెందును బోవలదని- "ఇతర మునికుమారులతోఁ జదువులో గర్వమునఁ బంతగింపరాదని" బోధించి - ఇంక నెన్నియో నీతులు చెప్పెను. వానిని మేము వేఱుగ నొకనీతిగ్రంథము వ్రాయఁదలఁచియుంచుట విడిచితిమి. అత్రి బదరికాశ్రమమునకు వేంచేసెను. ఆచేప బిడ్డలకు రొట్టెలు, పండ్లుపెట్టి వారి యాటలు వినోదములు చూచుచున్న యనసూయకడకు మన్మథుఁడు, అత్రిముని వేషము దాల్చివచ్చి తనచమత్కారములు గారడివానివలె సంచివిప్పి చూపఁబోయెను. ఈదుష్టచేష్టితములను గ్రహించి - నీమాటలు నాయొద్దనా! నీ చర్యలకుఁ దోడు మాయవేషములు కూడ నేర్చిన లోకమున మర్యాదలు నిలుచునా. తొలగిపొమ్ము. నాయెదుట నుండరాదు. నీవైదునిమిషములలో నీసామగ్రితో నీపరివారముతో నాయాశ్రమము విడిచిపోవలయును. అని పలికిన మన్మథుఁడు సిగ్గుపడి వెడలిపోయెను. లక్ష్మి యేమిజరిగినదని కొడుకు నడుగలేదు. తల్లితోఁ దనయవమానమును గొడుకు చెప్పలేదు.

ఒక్కరొక్కరిగర్వము నీరీతిగా సన్నగిల్లినది. కాని మనస్సులో ననసూయపై యెంత వృద్ధి పొందుచున్నది. అనసూయ పాతివ్రత్యము వారికి ఘనమనిపించినది. దానికింకొక్క చిన్నవిషయముతో నైనది. వినుండు.

ఒక్క బ్రాహ్మణకన్యగలదు. ఆమె పేరు నర్మద. సద్గుణవతి, విద్యనేర్చినది, బుద్ధిగలది, యని పేరుపొందినది. కన్యాత్వముననే దైవవశమున మరణించి స్వర్గమునకుఁ బోయెను. ఏమూలనో యొక్కమూలఁ బడియుండుమని యెన్నక పెద్దకుండల కసరుపెట్టు మనవారిం జూచుట లేదా. ధనమున్న హాయిగా నొకరిఁ బెట్టి తాము తినుచుండుట, ధనము స్వర్థముగా సెలవుచేయుచుఁ బెద్దపెద్దపదవులకు, కార్యదర్శులను మంత్రులను, గావలయునని యెన్నికలు, పరాభవములు, న్యాయస్థానము కెక్కుట మనకు విదితమే. నర్మద, పేరిణి, నరకము గాదు స్వర్గము. కడుపులోని చల్లకదలకుండ నొక్కచోట నెక్కడనో వారు చూపించినచోటఁ గూర్చుండుమనక, పతివ్రతలలోఁ జేరుదమని యత్నము. నేను పతివ్రతలలో నొక్కతెనుగా నిలిచెదనని యభిప్రాయము నడిగినది. తగునని కొందఱు, కొన్ని గుణములు తక్కువయని కొందఱు, నింద్రసభలోఁ జర్చించిరి. ఇంద్రునకు మనవి వ్రాసికొన్నది. కాగితము సభలోఁ బెట్టినాఁడు. సభలో ధర్మసందేహము- ఉపసభయొకటి నిర్మించి యీవిషయమై చర్చించి నిర్ధారణచేయుఁడని యింద్రుఁడాకాగితము మీఁద నట్లుగా వ్రాసి బృహస్పతి యొద్దికిఁ బంపెను. కొన్ని దినములనాఁటికి దానిని బుట్టలోఁ బడవైచిపెట్టిరి. చిత్రగుప్తులయొద్ద నాకాగితమునకు బదులువచ్చినదాయని నర్మద యడుగుచుండును. ఒక్కనాఁ డుపసభకూడినది. ఎన్నుట, బలపఱుచుట, చప్పట్లు చఱచుట, నేనెంతటి వాఁడను, మీరు నాకీ గౌరవమునిచ్చిరి. అగ్రాసనుఁడను గానని మీరెఱిఁగియేయున్నారు. నన్నుఁ బీటమీఁద నాఁడుఁబొమ్మవలెఁ గూర్చుండఁబెట్టి మీరే యీకార్యక్రమమునందు భంగములేకుండ సభను నిర్వహింపుఁ గొందురని ప్రార్థించుచున్నాఁడనని యధ్యక్షుఁడు తన వినయభావమును, వాడుక ముక్కలను వెలిపుచ్చుట-గొంతు

సవరించుకొనుట కూర్చున్నదిమొదలు సభాధ్యక్షునికి బల్ల క్రిందినుండి ప్రక్కబాగునఁ జీటులందించుట మీారే మైన నాల్గుముక్కలు చెప్పుఁడని ప్రక్కవారిని గిల్లుట యిట్టితంతు ముగిసిన పిమ్మట- యథావిధిగా కార్యక్రమము బల్లమీాఁదఁ బెట్టలేదేమి యని చిత్రగుప్తునిపైఁ గార్యదర్శి కన్నులెఱ్ఱజేసెను ఇందేమున్నది. ఒక్కటే యంశము. దీనికిఁ గార్యక్రమ మక్కఱలేదని తేలేదని చిత్రగుప్తుఁడు సమాధానము చెప్పెను. తేలేదుగదాయని చెప్పుము. అంతియకాని సభాక్రమమునకు విరుద్ధముగదా! అధ్యక్షుని యొన్నిక నేఁడేమి క్రొత్తదియనియా యీ చప్పట్లు మొదలైనవి. ఇది యొకపద్ధతి. కానిండు. వర్షప్రార్థన మొక్కటినే నేఁడు చర్చింపవలసినది. అని సభవారు సభాధ్యక్షునితో లేచి చెప్పిరి కట్టిపెట్టెదను. మీాకిష్టమని చెప్పెను. సభ జరిగెను. తీర్మాన మిట్లు చేసిరి.

"ఇంద్రుఁడుగారు నియమించినట్లు వర్షప్రార్థనమునకే సభవారిప్పట్టి ప్రాయపడుచున్నారు. కొన్ని కొన్ని చట్టములప్పుడప్పుడు రద్దుచేయుట, మార్చుట, సవరించుట మొదలైనవి కొన్ని రాజ్యములలోఁగలదు. ఇక్కడ బహుకాలమునుండి యట్టితలంపే లేదు. పూర్వాచారము ననుసరించి కవచధారిని గుడిలోనికి రానీయమని ననిప్పుడు, కవచములు, మీసములుముందుజుట్లు లేనివారెవ్వరు? ఈదెబ్బమునందు ముఖ్యముగా జరుగును. ఇఁక వర్షదేవు గూర్చి పూర్వశాస్త్రముల ననుసరించినదే యిప్పటి తీర్మానము. విధవల కట్టడములలోనికి వారెన్ని విధములుగాఁ జెడినను విధవలే చేర్చఁదగుదురు. కన్యల కట్టడములలోనికిఁ బంపవలసి వచ్చినను కన్యలనువారే రావలయును. వివాహమైన వారికట్టడములలోనికి నాకబలి నాఁడు చనిపోయినను దుకుమంగళస్నానములుచేయుచుఁ జచ్చినను వివాహసంస్కారమైనదనిపించుకొనిన వారే రావలయును. విధవలని వివాహితలని భేదము లేకుండఁ బతివ్రతలందఱు నొక్కభవనములో నుండవచ్చును. కాని వివాహముకానిదాని పాతివ్రత్యము పరిశీలనకెట్లువచ్చును? పతివ్రతయనఁగాఁ దాత్పర్యమేమి? పతిని దైవముగా వ్రతముచేయునది. పతిని బూజించునది ఇట్లెన్నియో రీతులు. ఎన్ని రీతులనాలోచించినను బెండ్లికాని వారికిఁ బతులున్నారో లేరో బహిరంగముగాఁ దెలియదుగానఁ గన్యకలు (కన్యకలనఁగాఁ జిన్నపెద్ద భేదములేకుండఁ బెండ్లికానివారు) పతివ్రతలలోఁ జేరుటకు వీలుకలుగదు."

ఈతీర్మానము నేకగ్రీవముగా నామోదింపనివా రున్న యెడలఁ జేతులెత్తుమంటిమి. ఒక్కరును జేయెత్త లేదు. కాఁబట్టి తీర్మానమయినది అని యధ్యక్షుఁడు చేతులుచేయు నప్పటికిఁ గొందఱు సభ్యులు దీనికంటె ముఖ్య, దీనికంటె ముఖ్యమైన సభలోనికి వెళ్లవలయు నని లేచిపోయిరి. నేను గంటక్రిందనేవచ్చినట్లు వ్రాసి కొందఱు కూర్చుండిన వెంటనేవెళ్ళిరి. కరతాళధ్వను లతో (చిత్రగుప్తులుమాత్రమే) సభ ముగిసినది దేవేంద్రుఁడుగారి యొద్దకుఁబంపిరి. దానిప్రతి యొకటి నర్మదకిచ్చిరి. చిత్రగుప్తులు చేసిరి. నర్మద పతివ్రతకుఁ జూపించినది. ఎవ్వరికిఁ జూపినను నిష్ప్రయోజనము. భూలోకమునకుఁ బోయి పెండ్లియైన దనిపించుకొని రాకున్న వీరి పట్టు వీడదు. అయ్యో, తీర్మానముల



సూర్యుఁ డుదయింప కుండునది యని నర్మదపలికెను.

సంగతియె యిట్టిది పొమ్మని యందఱును జెప్పిరి. తప్ప దని నర్మదకుఁదోఁచినది. పెద్ద పేరవచ్చుననియే కాని పడవలసిన కష్టములెన్నోయని యాలోచింపరు. భూలోకమునకువెళ్ళి, కుష్ఠువ్యాధి, దుఃసలితనము, చిల్లికోసము, పెండ్లి చేసికొనవలయునను నాళయుఁగల యొక బ్రాహ్మణుని, వీఁడు శీఘ్రకాలములో మృతినొందును. విధవనైనను పతివ్రతలలోఁ జేరవలయునను పట్టుదలతోఁ బెండ్లియాడినది. అతఁడామెను బహుబాధలు పెట్టెను. తిట్టెను, గొట్టెను, చెప్పనేల? ఒక్కనాఁడు నడువలేను. నన్నెత్తుకొమ్మని కట్టతోఁగొట్టె, పుంటికాలు కడిగి యీఁగలు వాలకుండఁ గట్టుకట్టి నదికి స్నానమునకుఁ దీసికొని పొమ్మని ముసలి బ్రాహ్మణుఁడు పట్టుపట్టెను. భుజముమీఁదఁ బెట్టుకొని మోచి నది యొద్దునఁజేర్చినది. కన్నులు కానరాకతపస్సు అచట చేసికొను నొక యోగిని ద్రొక్కినాఁడు. అతఁడు దానికిఁ గోపగించి నీవు సూర్యోదయము కాఁగానే చత్తువని శపియించెను. నావగఁడు చనిన నేను విధవనగుదు నాలసివచ్చెను. ఈరెండు కష్టములు రాకుండుటకై సూర్యుఁడుదయింప కుండునదియని నర్మద పలికెను. లోకములు చీకటిల్లు కప్పినవి. ఒక్కరికిని దోపకుండెను పట్టపగలు దీపములు పెట్టుకొని తిరుగుటకును గష్టమేగదా! దేవతలు, దానవులు, మానవులు నేకమైరి. ఏమి చేయుదమాయని సర్వవర్ణ సమామ్నాయ సభ జరిగినది. నర్మద మనమాటలకు లక్ష్య పెట్టదని కొందఱు, ఆఁడుదానిని మగవారు ప్రార్థించుటకు సిగ్గులేదాయని కొందఱు, సిగ్గు పౌరుషములున్నచో సూర్యునిఁ బోషింపుకొనుండని కొందఱు కొట్టుమిట్లాడిరి. ఇంతలో నొక కొంటి పాలకొట్టి వెలిఁగించుకొని నారదుఁడువచ్చెను. మీరు మీరు గింజుకొన్నను, సూర్యుఁడుదయింపఁడు. నామాటవిని మీరందఱునుగలసి అత్రిమునిభార్య మహాపతివ్రతయగు ననసూయను వేఁడుకొనుఁడు. ఆమె వచనములకు నర్మద వెనుకదీయదు అని చెప్పిపోయెను. పెద్దకాఁగడాలు వేయించుకొని యందఱును మహాపతివ్రత కడకువచ్చి గోలపెట్టిరి. పాపమామె నారీకల్లగ వెంటఁ బెట్టుకొని నర్మద యొద్దకువచ్చి సూర్యుఁ డుదయించుటకు సెలవిమ్మనె. నీ పెనిమిటి చనిపోయిన నేను బ్రదికించెదనని నర్మదను బతిమాలెను. ఆమెయట్లు చేసెను. ఈమె యిట్లు చేసినది. పైఁగా నా బ్రాహ్మణుడు రోగములన్నియుఁబోయి దృఢశరీరము, యౌవనమును వచ్చునట్లు ననసూయ యనుగ్రహించెను. ఈపతివ్రతనామ గౌరిలక్ష్మి సాని



ముగ్గురు మూఁడుచంటిబిడ్డలైరి. కేరుకేరుమని యేడువఁజొచ్చిరి.

త్రులకు మతేంతయనసూయను గల్గించినదంట నింతలేదు గదా.

తమతమ పతులను జేరి 'వలదు; ప్రయోజనములే' దని వారెంత చెప్పినను వినక మూర్ఖపుబట్టుపట్టి మీరు స్వయముగాఁ జని యనసూయను మోసపుచ్చిరమ్మని కోరిరి. అయ్యో, మేమును స్త్రీలమాటలు పట్టుకొని తిరుగ వలసినదేనా. అత్రియింట లేడు. ఎట్లేని పనిచేయఁగల మని చింతించుచునే త్రిమూర్తులును (బ్రహ్మ విష్ణు మహేశ్వరులు) అనసూయ కడకు యోగిరూపములతో వచ్చి మా కాకలిగానున్నది. మీయింటనున్నదే చాలును. మేము స్నానము జపము చేసికొని సిద్ధముగ నున్నారము. నీవు వస్త్రము విప్పివైచికొని వడ్డింపుమనికోరిరి. కోరిక యామెకుఁ జిరాకుపుట్టించినది. కాని సమయోచితమైన యుపాయ మామెను గాపాడినది. కూర్చుండుఁడని పీఠములు పెట్టినది. కూర్చుండిరి. కమండలువులోని నీరు కొంచెము తీసికొని వారి ముగ్గురిమీఁదఁ జల్లిన ముగ్గురు మూఁడు చంటిబిడ్డలైరి. కేరుకేరుమని యేడువఁజొచ్చిరి. ఇంతలో దిగంబరయై పాత్రలలో వడ్డించి మరల బట్టకట్టుకొన్నది. కాని బిడ్డల యేడుపు తనకు జాలిగొలిపినది. తానొకబిడ్డను తన శిష్యురాండ్రు ఇద్దరు బిడ్డలనెత్తికొని యాడించుచుండిరి. నారదుఁడు పరుగెత్తుకొని ముగ్గురమ్మల దగ్గఱకుఁబోయి, 'యిట్లట్లు జరిగినది. మాయమ్మలార! మీరీ గొడవకు రావలదని చెప్పితిని. నామాట వినలేదు సరి గదా పైఁగా నిట్టి తప్పుపనిచేయించిరి. రండు. మీరువచ్చి యనసూయను బతిమాలుకొనుఁడు. అత్రి యింటలేఁడు. కాఁబట్టి మగవానిమాట లామె వినదు. స్త్రీలను స్త్రీలే పలుకరింపవలయును. మించినది. నాతోఁ జెప్పరాదా. నన్నుఁబంపరాదా. పెద్దతలకాయలకు గౌరవహానికలిగిన లోకములో నెంత చిన్నతనము రండురండు. జాగుసేయ వలదని గుండెలు కొట్టుకొనుచు తనవెంటవచ్చు వారికి నారదుఁడు, అనసూయదర్శనమునకుఁగొనివచ్చెను. 'అమ్మా! మమ్ము రక్షించి మాకుఁ బతిభిక్ష పెట్టు'మని గౌరియు లక్ష్మియు సావిత్రియు వేఁడుకొనిరి. 'మీకేమి! పతిభిక్షయేమి! నేనేమిచేసితినని యనసూయ వింతపడియెను. 'వీరు ముగ్గురు మా భర్త'లని వారు చెప్పుకొనిరి-'నాకు బిడ్డలు లేరు. నేనీయఁజాల'నని యనసూయపట్టుపట్టివారిని దిరస్కరించినది. అపుడు వీరు ముగ్గురును గోలుమనిరి. ఆకాశవాణి, 'అనసూయా! నీపతి భగవంతుని వరము గోరి తెచ్చుచున్నాఁడు. ఈ త్రిమూర్తుల యంశమున నీకొక్కకుమారుఁడు కలుగును. వీరి పతులను మరల నిజస్వరూపులనుజేసి యిచ్చివేయుము. దీనివలన నీపతివ్రతౌత్కృష్ట్యము మఱింత వన్నెకెక్కు'నని పలికెను. ఇంతలో నత్రిముని విచ్చేసెను. నీరు మంత్రించి చల్లి బాలురను త్రిమూర్తులనుజేసి యెప్పటియట్లనిలిపెను. త్రిమూర్తులును వారివారి భార్యలవంకఁ దలలు వంచి చూచుచు మీకు శృంగభంగము చక్కఁగానైనదని సంజ్ఞలు చేసిరి. 'నేను, మీరు పరమపురుషులని యెఱుఁగను. ఎవ్వరోయతులని తలంచితిని. నన్ను క్షమింపుఁడని యనసూయ వేడికొనియెను. నీ తప్పేమియు లేదని వారు సపత్నీకులై దయచేసిరి. నారదుఁడు వారితోఁ గొంతదూరము వెళ్ళి నాకు దత్తాత్రేయదర్శనము చేయవలయునని యున్నది. సెలవిండని తిరిగివచ్చెను. అనసూయగర్భమునఁ గొన్ని దినములకు బ్రహ్మ విష్ణు మహేశ్వరుల యంశంబుల నొక్క పుత్రుఁడు దత్తాత్రేయుఁడు జన్మించి యా ముని దంపతులకు హర్షము గలిగించెను. దత్తాత్రేయుని వర్ణించుట నాతరముకాదు. రవివర్మ పటములోఁ గొంత వివరముజూచి యెల్లవారు నానందింతురు గాక!

